7

బాలనాగమ్మ

చిగటపు నరసింహమూర్తి.



BALANAGAMMA

చిగటపు నరసింహమూర్తి.

నరసాపురము

Distributors for Andhra:

Royal Pictures, Bezwada.

నటీనటులు

★

మాష్టర్ రాజేశ్వరరావు	బాలవర్ధిరాజు
ముంజులూరి కృష్ణారావు	మాయలమరాఠీ
పరబ్రహ్మశాస్త్రి	చాకలివాడు
లక్ష్మయ్యచౌదరి	తలారి రాముడు
మిస్ చెలం	బాలనాగమ్మ
మిస్ విజయ	సుభద్ర
మిస్ రమామణి	పెద్ది
మిస్ శాంత	సంగు
మిస్ రమాదేవి	సూర్యనాగమ్మ

★

నాట్యములు:
ఎ. రామారావు అండ్ పార్టీ

★

డైరక్టరు:
శ్రీ ఎస్. వి. యస్. రామారావు.

బాలనాగమ్మ

చిగటపునరసింహమూర్తి

● కథాసంగ్రహము ●

మహా పతివ్రత బాలనాగమ్మ ఆరుగురు అక్కలతరవాత పుట్టిన ముద్దు చెల్లెలు. ఈ ఏడుగురు కూతుళ్ళను తండ్రి—విధివిపాకంచేత నట్టడవిని విడిచిపెట్టి పోతాడు. వీరి మేనమామలు పానుగంటిరాజులు ఏడుగురు—వీరిని ఏడుగురిని తీసుకుపోయి వివాహం చేసుకుంటారు

బాలనాగమ్మకు బాలవర్ధిరాజు అనుఒక కొడుకుపుడతాడు. 11వరోజున ఉయ్యాలఉత్సవం జరుగుతుంది. ఆమరునాడు ఈ ఏడుగురురాజులకు గండికోట నుంచి పిలుపువస్తుంది. బాలనాగమ్మచాలావిచారంగాఉంటుంది. అప్పుడామె భర్త ఏడుగీతలుగీసి, నేనుతిరిగివచ్చినదాక ఈగిరులుదాటిరావద్దని చెప్పివెళ్లాడు.

నాగళ్ళపూడిగట్టునున్న కొండమీదమాయలమరాఠీతనమంత్రబలంతో ఒకకోట సృష్టించుకొనిఉన్నాడు. ఎందరెందరినో స్త్రీలను తెచ్చి తనవశంచేసుకుంటూఉంటాడు. వారందరిలో గాండ్లసంగు అన్నది ముఖ్యురాలు. మంత్రసిద్ధమైనగాజులో బాలనాగమ్మనుచూచి, ఆమెనువశపరచుకోడానికి నిర్ణయించుకుంటాడు. గాండ్లసంగుఎంతచెప్పినావినక బయలుదేరుతాడు జంగంవేషంతో.

పానుగంటి సింహద్వారందగ్గర నమ్మకమైనబంటు తలారి రాముడుంటాడు. జంగం మాయలలో పడిపోతాడు. జంగం విభూతిఇచ్చి నీకు పిల్లలు పుడతారు అని చెప్పి లోపలికి పోతాడు. అక్కడ ఒక చెరువుగట్టున మకాం చేశాడు. మాయ విభూతితో అద్భుతమయిన మహిమలు కనబరుస్తుంటాడు. ఊరంతా పేరు ప్రాకి పోయింది.

బాలనాగమ్మ మహలుదగ్గరకువెళ్ళి జంగంబిక్షమడుగుతాడు దాసివేసిన బిక్షంతీసుకోడు. బాలనాగమ్మ స్వయంగా భిక్షంవేస్తేసరే, లేకపోతే ఆమె కొడుకును నామంత్రబలంతో ఎత్తుకుపోతానని బెదిరించాడు. పాపం! బాలనాగమ్మ భర్తగీసిన 7 గిరులదగ్గరకు వచ్చింది. మాయలమరాఠీ వాటిని దాటిరమ్మంటాడు. రాకతప్పిందికాదు. వెంటనే జంగం ఆమెను ఒకకుక్కగాచేసి తనవెంట తీసుకుపోతాడు.

త్రోవలో కుక్కను బాలనాగమ్మగా చేసి, తన అభిప్రాయం చెప్తాడు. ఆమె నిరాకరించింది; ఏడ్చింది; బ్రతిమాలింది. లాభంలేదు. మళ్ళా మంత్రంతో బాలనాగమ్మను భస్మంలాగా చేసి, తన కోటలో ఖైదుచేస్తాడు.

పానుగంటిలో ఆరుగురుఅక్కలు దుఃఖించి, పావురాలద్వారా తమ భర్తలకు తెలిపిస్తారు. భర్తలు వీరావేశంతో మాయలమరాఠీకోటమీద యుద్ధానికి బయలుదేరుతారు. ఆకోటలో బాలనాగమ్మ ఏలాంటి బాధలయినా ఓర్చుకుంటుందిగాని, మాయలమరాఠీ కోర్కెనుమాత్రం అంగీకరించదు. కోటమీదికి యుద్ధానికి వచ్చినసంగతి తెలిపింది గాండ్లసంగు. ఇప్పుడయినా బాలనాగమ్మను విడిచిపెట్టు అన్నది. కాని, మరాఠీ మంత్రశక్తితో పెద్దసైన్యాన్ని సృష్టించి యుద్ధం చేసాడు. ఘోరమైనయుద్ధం జరుగుతుంది.

కొండరెంతోకష్టంతో మరాఠీనిపట్టుకొని, కాళ్లూ చేతులూ నరికి పారవేసిపోయారు. మరాఠీచస్తాడా? కాళ్లూ చేతులూఅతుక్కున్నాయి.మళ్ళీయుద్ధానికెళ్లాడు. ఈసారి వీడినిపట్టుకొని, కాల్చి,భస్మంచేసి, నీళ్లలోకలిపిపోయారు. ఏమిలాభం! మళ్లా మరాఠీబ్రతికాడు.యుద్ధానికివెళ్లి ఏడుగురురాజులను, వారి సైనికులను అందరిని రాళ్లుగా మార్చివేశాడు. పానుగంటిలో ఆర్గురు రాణులు దుఃఖించారు. ఉన్నఒక్కబిడ్డ బాలనాగమ్మకొడుకును సాకుతూ ఉంటారు.

16సంవత్సరాలు అక్కడబాలనాగమ్మ పడరానికష్టాలుపడుతుంటుంది. గాని అంగీకరించదు. మరాఠీ బలవంతంచేసిచూచాడు. గాని లాభంలేదు.

బాలనాగమ్మ కొడుకు బాలవర్ధిరాజు పెద్దవాడయ్యాడు. సీతమ్మ కుండతో నీళ్లు తీసుకుపోతూవుంటే, అంబుతో కుండకు చిల్లు పెట్టాడు. సీతమ్మకు కోపంవచ్చి తండ్రులను చంపి, తల్లిని పరులపాలు చేసినవాడని తూలనాడింది, ఇంటికిపోయి ఆరుగురు తల్లులను అడుగుతాడు. నిజంచెప్పక తప్పదు. బాలవర్ధిరాజు ఉగ్రుడయిపోతాడు. ఆమరాఠీనిచంపి, తల్లిని తండ్రులను విడిపించుకొని వస్తానని బయలుదేరాడు.

మరాఠీ బాధలు పడలేక బాలనాగమ్మ ఆత్మహత్య చేసుకోడానికి చూస్తుంది. గాండ్లసంగు అడ్డుపడి నీకొడుకు యీపాటికి పెద్దవాడై ఉంటాడు. నిన్ను విడిపించడానికి వస్తాడు అని ప్రోత్సాహం కలిగిస్తుంది.

బాలవర్ధిరాజు అడవులు కొండలు దాటి పులిరాజుపట్నంచేరి ఒక పేదరాసిపెద్దమ్మ యింట బసచేస్తాడు. 6 నెలలునుంచి ఆవూరిలో ఒక పెద్ద పులి భయంవుంటుంది. ఆపులినిచంపినవానికి తనకూతురి [illegible]

రాజు ప్రకటిస్తాడు. ఆసంగతివిని బాలవర్ధిరాజు బయలుదేరాడు. పులినిచంపి గుర్తుకోసం గోళ్లుకోసుకొనిబసకెళ్లాడు. ఆదారినేపోతూఒకచాకలితిప్పడు చచ్చినపులినిచూస్తాడు. కల్లుమత్తుతో ఈపులిని నేనేచంపానని రాజుకూతుర్ని పెళ్ళిచేసుకోడానికి చంకలెగరవేస్తుంటాడు. రాజుమంత్రులు; ప్రజలు విచారిస్తుంటారు. తుదకురాజుకూతురు చాకలివాడినా పెళ్ళిచేసుకోవడం అని.

పేదరాసిపెద్దమ్మకు బాలవర్ధిరాజునిజంచెప్తాడు. గుర్తుగ గోళ్లిస్తాడు. వాటినితీసుకొని పేదరాసిపెద్దమ్మ నగరికివెళ్లి నిజంతెలియపరచింది బాలవర్ధిరాజునుపిలిపించి, వివాహంసంగతి తెలియజేసారు.మాయలమరాఠీ చెరలోవున్న తల్లినివిడిపించినదాకా పెళ్ళిచేసుకోనని బాలవర్ధిరాజుఅంటాడు. కొన్నాళ్లు అక్కడవుండి, బయలుదేరి మరాఠీ కోట చేరుతాడు.

ఆకోటకాపలాపాలిమేరశక్తి బాలవర్ధినిజూచి మోహించింది పులిరాజుకూతురుసుభద్రలాగ మాయవేషంవేసుకుని బాలవర్ధిని చేరింది. మరాఠీనిచంపటానికికొన్నివుపాయాలు చెప్పింది పూలదండలుసప్లయిచేస్తూవుండేతంబళ్లపెద్దికి మనుమడిలాగ వెళ్లి నీపని పూర్తిచేసుకో అని చెప్పి, మంత్రమహిమగల ఒక రత్నాన్నిచ్చింది. బాలవర్ధిరాజు తంబళ్లవీరయ్యగా మారిపోతాడు. పెద్దుఇంటిలో ప్రవేశిస్తాడు. పూలదండలు చిత్రవిచిత్రంగా తానేకట్టిఇస్తుండేవాడు. మరాఠీ ఆదండలుచూచి ఆనందించేవాడు. ఆదండలతో అలంకరించుకొని మళ్లీ బాలనాగమ్మ అంగీకారంకోసం బయలుదేరాడు లాభంలేదు.

బాలవర్ధి తనఉంగరాన్ని పెట్టి ఒకదండకట్టిదానిని బాలనాగమ్మకేఇవ్వమని పెద్దుతో చెప్పాడు. బాలనాగమ్మ దండనువిసిరికిందకొట్టింది.ఉంగరం!16 యేళ్ళసంగతులన్నీ స్మరణకొచ్చాయి. బిడ్డవొచ్చాడుకదాఅని ఆనందించింది. బాలవర్ధి పెద్దుతో మరాఠీవద్దకెళ్ళాడు. ఏంకావాలని మరాఠీఅడిగాడు కోట అంతా చూడాలనివుందంటాడు. మెల్లగా తల్లినిచూచి, మరాఠీ ప్రాణరహస్యము తెలుసుకోవలసిందని తల్లికి ఒక ఉపాయం చెప్పాడు.

బాలనాగమ్మ ఆప్రకారం మరాఠీని భోజనానికిపిలిచింది. గాండ్లసంగు ఎంతవద్దన్నా, మరాఠీ సంతోషంతో భోజనవసతు లేర్పాటుచేశాడు. బాలనాగమ్మ చాల చమత్కారంగా తనప్రాణరహస్యం మరాఠీకిచెప్పి అతడి నమ్మకము చూరబుచ్చుకుంది. ఈఆనందంవల్లనూ, త్రాగినకైపువల్లనూ మరాఠీ తన ప్రాణరహస్యాన్ని బాలనాగమ్మకుచెప్పాడు బాలనాగమ్మ9రోజులవ్రతంపట్టినది. పెద్దునుపిలచి, తానుకట్టిన ఒకదండఇచ్చి, ఇలాంటిదండలు కట్టి తీసుకురా అని ఆజ్ఞాపించింది. పెద్దు ఈదండను బాలవర్ధిరాజుకు యిచ్చింది.

విగటపునర్షింహమూర్తి.

బాలవర్ధికి మరాఠీ ప్రాణరహస్యం తెలిసింది. బయలుదేరాడుసంజీవిగడ్డకు సముద్రందగ్గరకు వచ్చాడు. ఒక మర్రిచెట్టుకిందకూర్చున్నాడు. ఏమీతోచక ఆ చెట్టుమీద గండభేరుండపక్షి పిల్లలున్నాయి. వాటినితినడానికిఒక నాగుపాము చెట్టుపైకి ఎక్కుతుంది. బాలవర్ధికిశక్తి ఇచ్చిన రత్నం తలలోపెట్టుకుంటాడు. ఒకచంద్రాయుధము చేతికివస్తుంది. దానినివిసిరి పామును రెండు ముక్కలుగా చేస్తాడుఆపాముతలబాలవర్ధిదగ్గరపడిఅతనినికరుస్తుంది బాలవర్ధిచచ్చిపోతాడు.

తర్వాత ఏం జరుగుతుందో తెరమీద చూడండి......

పాటలు, పద్యాలు.

బాలనాగమ్మ అండ్ అక్కలు

నిదురపో నాతండ్రి నిదురపోవయ్యా
నిదురపో ననుగన చిన్నారిరాజా. జో జో॥

1. బంగారుగంటలా పైడి ఉయ్యాలా
పండుకోబెట్టి నిను పాడేను జోలా. జో జో॥
2. అలుకు వులుకు మాని హాయిగా నీవు
ఆనందడోలలో ఆడుకోవోయి. జో జో॥
3. నీలాల నింగిలో నిలిచి దేవతలు
రేపుమాపు నిన్ను కాపాడగలరు. జో జో॥
4. నాగేంద్రుడున్నాడు ననుగన్న తండ్రీ
కంటికి రెప్పవలె కాపాడు నిన్ను. జో జో॥

బాలవర్ధిరాజు

ప॥ ప్రియజననీ, వరదాయీ దేవీ
అ॥ జయ కరుణాభరణా, వరవీణా
రాగసుధారసపానాధీనా
రమణీహాకమలానుసరాణీ ॥ప్రి॥
చ॥ మంజులభాషా
మంగళహాసా
మానితలీలా
మహీమోల్లాసిని
పావని వాణీ ॥ప్రి॥

కాఫీరాగం — సంజాచీకవాలీఫీకా

బాలవర్ధిరాజు

హే ప్రభో, జీవనప్రభా లోకేశా కరుణామయా
కృపగనీ భావిగతీ ఏమౌనో...
ప॥ భావిగతీ ఏమౌనో...
అ॥ ఏమో యేమో స్వప్నాలే నిజమేమో
జీవితగాథయె స్వప్నాలోకము స్వప్నములే
నిజమౌనో కావో చంచలమాయాజాలము
భూమీ ॥భా॥
చ॥ అంధనిశీధిని ఆశాజ్యోతీ
జ్యోతికి తోడనె నీడా.
గిరులను దాటిన లోయా లేదే లోయలపై గిరికామాలా ॥భా॥

చాకలివాళ్ళు

సినోన్నదా మేలైన దీకులము గుంజరా, తెల్లగా, మెల్లగా,
జోర్ సే బార్ సే, ఫోర్ సే
మంచికినీ చెడ్డకీ మామే వుంతామూ
దేవుడి కోయిల్లో, దివ్వేలగింతామూ మామే దివ్వేలిగింతాం
సాకిరీ సేసినా ఆలన పాలన కాశంత లేదాయె మాకు
తల్లే గంగాలమ్మ, సల్లగా సూత్తేనీ
సాగదా, యీపనీ, సులువుగా, మనకూ
సైకులముతో సాటి, పనిపాటులోనూ
ఓదాలుతో మమ్మ, సూడాలిబాబూ,
అందమైన సందమూ, కట్టుతో వుందీ
నీటూగోటూ కట్టులో వుంతాయి, పట్నా
కోటలో పేటలో, గొప్పగా తిరిగీ
పప్పుగావుంతాను. నానూ ఒప్పుగా వుంటాను.
లేనోళ్ళు వున్నోళ్ళు ఒకటేను మాకు
పనిసూచి యిలవుంచి యీనామియ్యాలా
యనకడ్డ మాకులము ఎలుగూకు తెండి
అందరికిలవైన చాకలికులము.

కమాచ్ రాగం — దాద్రా

విమలకుమారి

ప॥ రావె సఖీ రాజతనయ పెండ్లిచూడగా! పెండ్లిచూడగా!

చ॥ పండ్లు పసుపుకుంకుమమూ పళ్లెములో పోసి తేవె
పెండ్లిచూడగా... పెండ్లిచూడగా.

చ॥ చిరమంగళకరమే సురుచిర దంపతిప్రేమా
పరిణిత యవ్వన ఫలమేగా పరిణయసుఖమే

చ॥ రమణీయసుమా మాలలు తేవె
రావె రాజతనయకే రాగమొలయగా.

తిలక్కామోద్ — హేర్వా తాళ్

విమలకుమారి

చెలి॥ గోకులబాలా, ఓ వనమాలీ చేకొని రావాలా?
మాలా, మాలా, చేసితిరా సుమమాలా
చైత్రపూజలకు చేసిన మాలా చేకొనిరా మాలా.

సుభద్ర॥ వలపులకై, కొమ్మలగూడి ఝుమఝుమ
పాడును తుమ్మెదరేడూ కలువలతో గిలిగింత
లిడున్_పున్నపుచంద్రుడు నేడే

చెలి॥ సమకూర్చిన మాలను దాలుచుకోరా
పూజలు చేసెద రారా.

సుభద్ర॥ కోయ్ కోయ్ కోయ్ కోయిలా
పాడవె పెండిలిపాటా.

బాలవర్ధిరాజు॥ ఓహో వనితామణీ: ఓ వనరాణి
ప్రేమసుధా, ప్రేమసుధా, ప్రియ ప్రేమవిలాసా
ప్రేమరాశీ, ప్రేమవిలాసా.

గౌడ్ సారంగ్ — త్రితాల్

బాలవర్ధిరాజు

ప॥ సుమనోవిలాసా, హాసా శోభామయా
సువసంతా ॥సుం॥

అ॥ అనురాగశోభితాకారా, సుమమాలికాహారా,
వనచంద్రికాహారా ! హాసా
లతికాప్రమోదా (శోభామయామోదావహా)
సువసంతా ॥సు॥

చ॥ రాగరంజితలతాంతా
రమణీయ పుష్పవనకాంతా
దరహాస భాసితాశాంతా
నీరవ ప్రశాంతా!!!

బేహాగ్ మిశ్ర — కహేర్వాతాళ్

మాయా సుభద్ర వరలక్ష్మి

ఓ సుందర సుకుమారా !
నా అందపు చెలికాడా!
నా అందము, చందము, పొందుమురా
ప్రియ మొందర ప్రేమసఖా ॥ఓ॥
సురుచిరరమణా, సుందరచరణా
సుఖింపరావేరా _ ప్రియ సుధాకరాకారా
కిలకిల నవ్వుల క్రీడలు తేలా
బిరాన రావా నను గైకోరా
నేనిక నిలువా_జాలనురా
నీ దయనే_కోరితిరా
నిను విడగలనా _ ఓ ప్రియా ॥ ఓ సు॥

హిందూస్తానీ తోడి — దాద్రా తాళం

ముష్టివాడు

రేపేమి రాగలదో _ ఎవ్వారి కెరుకా
యీ పాడు _ తనువునకై మమతా _ విడగా _ రాదా,
నీ దార _ సుతులు _ తనువుతో _ పోదురుగాదా
విరోధ మెందులకో _ విఘాతమా బ్రతుకే
ముదాద _ శాశ్వతమా _ మార్గమ్మును _ జూడగదే.

మాండ్ — త్రిశ్రగతి ఏకతాళం

ముష్టివాడు

రాగలవోయీ - రాజకుమారా
జయమగుగా
శుభమగుగా
వేగము నీ కనువగు - యీ పయనమూ
భద్రముగా - బోవుము - నీకగు శుభమూ.

నాదనామక్రియ — త్రిపుటతాళం

జంగం

జ్ఞాన బ్రహ్మానందయోగి
జన్మకర్మాల నెడబాపె - చిన్మయయోగీ!

1. పంచాక్షరీ మంత్ర పఠన చేయారన్న
పఠనచేసిన యమునా - పారిపోవునన్న
పారిపోతే అంబ - ఫలమిచ్చునన్నా
ఫలము నందినవాడు - పరమ గురుడన్న.

2. మూడారువాకిళ్లు మూయవలెనన్న
ముక్తి - వాకిట నిలచి - తలుపు తీయన్న
తలుపు తీసితె అంబ - తేజమిచ్చున్న
తేజ మందినవాడు - తా గురుడోయన్న.

బాలనాగమ్మ

హే మనుజావనశౌరి
వన్నెలు సుదర్శనధారీ
కురుసభలో అవమానము పొందా
ద్రౌపది నేలితి గాదా
మొసలినోటబడి మొరలిడు గజపతి
ప్రాణము గాచితి గావా
అంబరీషవ్రత మారడిసేయక

ఆదరించితివి గాదా
మగని కినుక శిలయైన అహల్యకు
జీవమొసగితివి కాదా
అమాయిక నేనీ పదసేవిక నే
నా మనసు దీర్ప రావా
నీ శరణాగతపోషక బిరుదము
నేతిబీరవలె చేయకు దేవా.

బాలవర్ధిరాజు

సాహసమే, బలమూ :
మానవబలమే దైవసహాయమూ,
ధైర్యసాహసముతో, కృషిచేయా,
అదిరయే, జయమూ కాదా.

పద్యములు

గీ॥ నా జనని బాలనాగమ్మ పూజనీయ
నిష్కళంక చరిత్ర పునీతయేని
ఆ మహాసాధ్వి దివ్యమహాత్మ్యగరిమ
వృక్షతతి ఒక్కవ్రేటుతో వ్రీగుగాక.

ఉ॥ అమ్మ వరాలకొమ్మ ముగురమ్మల మించిన యమ్మ,
బాలనాగమ్మ పవిత్ర శీలవతియై వెలుగొందునయేని,
మా యమ్మ పతివ్రతా ఘన మహాత్మ్యము చేత
క్షణాన ఇందు వృక్షములు ఖండఖండములుగా పడిపోవును గాక వ్రేటుతో॥

ఉ॥ మాయలఫకీరు హంతకుని మాయకులోనై నాదుతల్లి శ్రీ
కాయువుయా ననిత్యమున కాపదకూర్పక నేటిదాక
నా శ్రేయమె కోరుచున్న యదియేని, మదీయ కరస్థ చంద్రహాసా
యుతధార! గుట్టలుగ వృక్షజములన్నియు గూలుగా కిలన్॥

బాలవర్ధిరాజు అండ్ సుభద్ర

సుఖదాయీ, సుఖదాయీ, సుఖదాయీ,
మృదుమధురా ప్రణయరతీ మోదమెగా, మోదమెగా॥
కమలదళా, నయనకళా, కాంచుటయే, కావ్యలతా
కనకలతాతను లలితా నినుకనినన్ ముదమెందవూ ॥సు॥
మనోహారిణీ నే ప్రియమిడగా,
మహితాప్రమోదమూ,
మనమెలయూ మదికలయూ మంగళమే మనకిక వెలయూ
మహి సుఖమే, మఱదె యికన్, మయిమరచీ, మనుదము తే
మన్ననలీ, క్రొన్ననలీ, మహిత శుభమ్, మంగళమూ ॥సు॥

బాలనాగమ్మ



ఆంధ్రజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

రాయల్ పిక్చర్స్, బెజవాడ.

రాజహంస ప్రెస్, జండాపంజారోడ్, రాజమండ్రి.